అడుగడుగునా నీరా'జనం'

కేసీఆర్ బస్సుయాత్రకుఏ వీఆర్‌తండా వద్ద స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు,నా యకులు

భూత్పూర్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ బస్సు యాత్ర శనివారం సాయంత్రం పాలమూరు నుంచి కందనూలుకు బయలుదేరగా గ్రామగ్రామానన్నా ప్రజలు నీరాజనం పలికారు. ఉద్యమ నేత, గులాబీ బాస్ కేసీఆర్‌కు అడుగడుగునా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. భూత్పూర్‌లో మాజీ ఎంపీపీ సత్తూర్ సుకన్యానారాయణగౌడ్ గుమ్మడికాయతో దిష్టి తీసింది. గోప్లాపూర్ శివారులో వరి కుప్పల వద్ద రైతులు రోడ్డుపైకి రావడంతో బస్సును ఆపగా రైతు శ్రీనివాసులు కేసీఆర్ వాహనం ముందు గుమ్మడికాయ కొట్టాడు. కొత్తమొల్గర వద్ద బీఆర్ఎస్ నేత నర్సింహాగౌడ్‌తోపాటు నాయకులు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వెల్కిచర్ల, మద్దిగట్లకు చెందిన నాయకులు కేసీఆర్ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. అనంతరం ఏవీఆర్(ఆల వెంకటేశ్వర్‌రెడ్డి) తండాలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ముంపు బాధితులతో కరచాలనం చేశారు. వారు కట్టుకున్న ఇండ్లను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జై తెలంగాణ అంటూ నినాదించి అక్కడి నుంచి కదిలారు. స్వాగతం పలికిన వారిలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, రామకృష్ణ, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ, సాయిలు, వెంకట్రాములు, వెంకటయ్య, ప్రజలు ఉన్నారు.

భూత్పూర్‌లో కేసీఆర్ బస్సుకు హారతి ఇస్తున్న బీఆర్ఎస్ మహిళలు, గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న నాయకుడు

ఏవీఆర్ తండావాసులతో ముచ్చట

బస్సుయాత్రలో భాగంగా శనివారం మండలంలోని ఏవీఆర్ తండాలో ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయండి.. మనమే గెలుస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే జాతీయ పార్టీల(కాంగ్రెస్, బీజేపీ)కు చెంపపెట్టు అవుతుందని సూచించారు. అనంతరం తండావాసులు, కార్యకర్తలకు కరచాలనం చేశారు. మాజీ సర్పంచులు ఆంజనేయులు, రామురాథోడ్, మన్యానాయక్, తారూనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థినులనుఅభి నందిస్తున్నబీఆ ర్ఎస్అధి నేతకేసీ ఆర్

శభాష్ అనూష..

● ఇంటర్ విద్యార్థినిని అభినందించిన కేసీఆర్

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 27 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్‌కు చెందిన కేజీబీవీ విద్యార్థిని అనూష ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించింది. ఈ క్రమంలో శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో కేజీబీవీ విద్యార్థినులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. మారుమూల ప్రాంతాల్లో మాలాంటి వాళ్లు చదువుకునేందుకు ఏర్పాటుచేసిన రెసిడెన్షియల్ స్కూళ్లతో ఎంతోమంది పేద విద్యార్థినులకు మేలు జరిగిందని, పాలమూరులో ఉంటున్న కేసీఆర్‌ను కలిసేందుకు వచ్చామని విద్యార్థినులు తెలిపారు. అనంతరం స్టేట్ ర్యాంకర్ అనూషను కేసీఆర్ అభినందించారు.

విద్యార్థినిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

విద్యార్థినినిఅభిన ందిస్తున్నఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), ఏప్రిల్ 27: చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కృష్ణయ్య కుమార్తె శిరీష ఇంటర్ ఎంపీసీలో 984 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా శనివారం మహబూబ్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆ విద్యార్థినిని అభినందించారు. పైచదువులలో కూడా శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరి పాల్గొన్నారు.

దేవుడిని అడ్డుపెట్టుకొని నీచరాజకీయాలు

పొన్నకల్‌లో మాట్లాడుతున్నఎమ్మెల్యేజీ ఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 27: దేవుడిని అడ్డుపెట్టుకొని బీజేపీ నీచరాజకీయాలు చేస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం అడ్డాకుల మండలంలోని పొన్నకల్, ముత్యాలంపల్లి, వర్నె గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే జీఎంఆర్ ఇంటింటి ప్రచారం, రోడ్ షో, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా వర్నెలో పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, మాజీ జెడ్పీటీసీ బాల నర్సింహులు, మండలాధ్యక్షుడు తోట శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీశ్వర్, హేమవర్ధన్‌రెడ్డి, లలితమ్మ, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి

కల్లెపల్లిలో మాట్లాడుతున్నజ డ్చర్లఎమ్మెల్యేఅని రుధ్‌రెడ్డి

రాజాపూర్, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అగ్రహారం పోట్లపల్లి, కల్లెపల్లి, బీబీనగర్, నాన్‌చెరువుతండా, ఈద్గాన్‌పల్లి, మల్లెపల్లి గ్రామాల్లో వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వాహించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, శ్రీనూనాయక్, యాదయ్య, శ్రీశైలం, నర్సింహులు పాల్గొన్నారు.

వెల్కిచర్లలో మాజీ ఎమ్మెల్యే కారు తనిఖీ

వెల్కిచర్ల శివారులో ఆల వాహనాన్ని తనిఖీ చేస్తున్నఅధి కారులు

భూత్పూర్, ఏప్రిల్ 27: మండలంలోని వెల్కిచర్ల శివారులో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు. శనివారం రాత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను ముగించుకొని తిరిగి వస్తుండగా ఆకస్మాత్తుగా అధికారులు వాహనాన్ని ఆపారు. వాహనంలో ఉన్న బ్యాగులు, సీట్ల కింద తనిఖీ చేశారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27 : క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి పతకాలు సాధించాలని అథ్లెటిక్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, సీడీపీవో శ్రీలత అన్నారు. ఈనెల 28న(నేడు) సూర్యపేటలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు శనివారం జిల్లా జట్టు సూర్యపేటకు బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జట్టు సభ్యులు రాష్ట్ర స్థాయిలో జరిగే అండర్-14,16,18, 20 మెన్, ఉమెన్ విభాగాల్లో మిడిల్ డిస్టెన్స్ రన్, లాంగ్ డిస్టెన్స్ రన్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోచ్ జగదీశ్, అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష

నారాయణపేటరూరల్, ఏప్రిల్27 : మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కోసం ఆదివారం ప్రవేశపరీక్ష జరగనుంది. నారాయణపేట జిల్లాలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 1008మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు డీఈవో అబ్దుల్‌గని, పరీక్షల కన్వీనర్ సుగుణశ్రీ తెలిపారు. ఉదయం 10 నుంచి 12:30 వరకు పరీక్ష జరగనున్నట్లు, ఈ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో తెలిపారు.

కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 27 : ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఎస్సెస్సీలో 614మంది విద్యార్థులకు గానూ 525 మంది విద్యార్థులు హాజరుకాగా 89మంది గైర్హాజరయ్యారు. ఇంటర్‌లో 734మంది విద్యార్థులకు గానూ 638మంది పరీక్షలకు హాజరు కాగా 96మంది గైర్హాజరైనట్లు డీఈవో, టాస్ కోఆర్డినేటర్ తెలిపారు.

మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం

పాలమూరు, ఏప్రిల్ 27 : మహబూబ్‌నగర్‌లో రెండు రోజులపాటు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ అగ్రికల్చర్, ఇంజినీరింగ్ ఆన్లైన్ పరీక్షలు జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎంసెట్ రాసే విద్యార్థులకు ఇదోక మోడల్ అని పరీక్ష అని అన్నారు. ఈ పరీక్షలో దాదాపుగా 350మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

ఊట్కూర్, ఏప్రిల్ 27 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీపీ మణెమ్మ, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ విండో చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మొగ్దుంపూర్, బిజ్వారం, అవుసలోనిపల్లి గ్రామాల్లో భూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు యజ్ఞేశ్వర్‌రెడ్డి, ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్, లింగం, అశోక్, నర్సింహులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతర పోస్టర్ ఆవిష్కరణ

ఊట్కూర్, ఏప్రిల్ 27 : మండలకేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు శంకర్, కొండన్ భరత్ మాట్లాడుతూ నారాయణపేటలో నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలకు దళితులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బలరాం, రాజు,వెంకటేశ్, శంకరప్ప, మల్లేశ్ పాల్గొన్నారు.

స్వరాష్ట్ర సాధనకుదిక్సూచిలానిలి చింది

● ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ● గులాబీ జెండాలను ఎగురవేసిన పార్టీ శ్రేణులు ● కేక్‌లు కట్‌చేసి సంబురాలు

నారాయణపేటలో బీఆర్ఎస్ జెండాఆ విష్కరణలో జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, కార్యకర్తలు

బీఆర్ఎస్‌జెం డానుఆ విష్కరించిన మక్తల్ పట్టణ అధ్యక్షుడు హనుమంతు, కార్యకర్తలు

మరికల్‌లోబీఆ ర్ఎస్‌జెం డానుఎగు రవేస్తున్న పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యకర్తలు

నారాయణపేట, ఏప్రిల్ 27 : స్వరాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ దిక్సూచిల నిలిచిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగారం చౌరస్తా వద్ద ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభు త్వం గత పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని ప్రగతి పథాన నిలుపుతూ అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అంజలి, బీఆర్ఎస్ పట్ట ణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, సీనియర్ నాయకు లు చంద్రకాంత్, ప్రతాప్‌రెడ్డి, శివరాంరెడ్డి, యాం కి హన్మంత్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రవి, చంద్రశేఖర్, వెంకట్రాములు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు తిరుపతయ్య, వైస్ ఎంపీపీ రవికుమార్ మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ నేడు రైతుల పార్టీగా మారిందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని వివరించారు. కా ర్యక్రమంలో నాయకులు, హన్మిరెడ్డి, మాజీ సర్పంచ్ గోవర్ధన్, బసంత్, రామస్వామి, జగదీశ్, నర్సింహులు, సత్తార్, కృష్ణారెడ్డినర్సింహారెడ్డి, నగేశ్, తిమ్మన్నగౌడ్, సీమ మాసన్న పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో బీఆర్ఎస్

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిందని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జడ్చర్లలోని అంబేద్కర్‌చౌరస్తాలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అన్ని వర్గాలను ఏకం చేసిందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి పేదవర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు, మాజీ ముడా డైరక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తి..

మక్తల్ టౌన్, ఏప్రిల్ 27: పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు హనుమంతు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాస గృహంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జట్ల శంకర్, మహమూద్, గోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, రవికుమార్, అన్వర్‌హుస్సేన్, రాజు, శివకుమార్, సాగర్, నర్సింహులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా: రైతు మృతి

రఘుపతిరెడ్డి (ఫైల్)

ధన్వాడ, ఏప్రిల్ 27 : ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి చెందిన ఘటన శనివారం గున్‌ముక్ల గ్రామంలో చోటుచేసుకున్నది. ధన్వాడ ఎస్సై రమేశ్ కథనం ప్రకారం.. మండలంలోని గున్‌ముక్ల గ్రామానికి చెందిన రైతు రఘుపతిరెడ్డి ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో వరికోత మిషన్ రావడంతో దానిని తప్పించే ప్రయత్నం చేయగా స్టీరింగ్ ఫెయిల్ కావడంతో ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రఘుపతిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతురాలి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా దవాఖానకు తరలించారు.

రశీదు లేని నగదు సీజ్

రాజాపూర్, ఏప్రిల్ 27 : రసీదు లేకుండా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రవి తెలిపారు. శనివారం మండలంలోని రంగారెడ్డిగూడ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం వెళ్తున్న రోశప్ప, అదిశేఖర్, అఖిల్ బొలెరా వాహనంలో తరలిస్తున్న రూ.3,37,300 నగదును సీజ్ చేసి మహబూబ్‌నగర్ ఎన్నికల సంఘం అధికారులకు అప్పగించినట్లు ఎస్సై రవి తెలిపారు.

మద్యం పట్టివేత

మక్తల్ టౌన్, ఏప్రిల్ 27: అక్రమంగా తరలిస్తున్న 77.88 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఎస్సై ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా ట్రాన్స్‌పోర్టులో ఇద్దరు వ్యక్తులు 77.88 లీటర్ల మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు.

వడదెబ్బతో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

కోస్గి, ఏప్రిల్ 27 : వడదెబ్బతో గుర్తు తెలియని వృద్ధురాలు (80) మృతి చెందిన ఘటన కోస్గి ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కోస్గి బస్టాండ్‌లో ఉన్న వేపచెట్టు కింద గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు ఆర్టీసీ సిబ్బంది సమాచారం ఇవ్వగా, వెంటనే అక్కడికి చేరుకొని వివరాలు సేకరించినట్లు తెలిపారు. భిక్షాటన చేసుకుంటూ అక్కడే ఉండే వృద్ధురాలు వడదెబ్బతోనే మృతి చెంది ఉంటుందని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. మృతదేహాన్ని కోస్గి ప్రభుత్వ మార్చురీకి తరలించారు. ఎవరికైనా ఆచూకీ తెలిసిస్తే సెల్ నెంబర్ 8712670406, 871267084 ను సంప్రదించాలని ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు.

బైక్‌ను ఢీ కొట్టిన కారు

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 27: మోటర్ సైకిల్‌ను కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డాకుల మండలంలోని గుడిబండ గ్రామానికి చెందిన రవి, వెంకటస్వామి గ్రామం నుంచి హైదరాబాద్ వైపు మోటర్ సైకిల్‌పై శాఖాపూర్ ఎల్అండ్‌టీ టోల్‌గేట్ సమీపంలో వెళ్తుండగా, వెనకాల కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని ఎల్అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. వెంకటస్వామి బావ కురుమూర్తి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ రహమాన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఐస్‌క్రీంలో ఈగ..

మిడ్జిల్, ఏప్రిల్ 27 : ఐస్‌క్రీంలో ఈగ పడిన ఘటన శనివారం కొత్తూరులో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం సైకిల్‌పై ఐస్‌క్రీంలు విక్రయించే వ్యక్తి నుంచి చిన్నారులు ఐస్‌క్రీం తీసుకోగా అందులో చనిపోయిన ఈగ కనిపించింది. ఐస్‌క్రీం తయారీకి పరిశుభ్రమైన నీటిని ఉపయోగించకుండా తయారు చేయడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి ఐస్‌క్రీం ఫ్యాక్టరీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

భార్య కాపురానికిరా వడంలేదనిభర్త ఆ త్మహత్య

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 27: భార్య కాపురానికి రావడంలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన అడ్డాకుల మండలంలోని బలీదుపల్లిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డాకుల మండలంలోని బలీదుపల్లికి చెందిన బుడగ జంగం గోవిందమ్మను కొత్తకోట మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బొక్క రాజేశ్(35)తో పదేండ్ల క్రితం వివాహమైంది. నలుగురు ఆడ పిల్లలు ఉన్నారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో గోవిందమ్మ కొంతకాలంగా తల్లిగారి ఊరైన బలీదుపల్లిలోనే ఉంటోంది. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి డోక్క రాజేశ్ బలీదుపల్లికి వచ్చి భార్యను కాపురానికి రావాలని తగాదా పెట్టుకున్నాడు. నువ్వు రాకుంటే నేను చనిపోతానని అనడంతో, ఆమె రానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. దీంతో రాజేశ్ రాత్రి సమయంలో భార్య ఇంటి పక్కన ఇంటికి ఉన్న ఇనుప సీకుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం గమనించిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఎస్సై సంఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

VIVEKANANDA DEGREE COLLEGE
H.No.13-127, Registration Office Building, Bhagyanagar Colony,Shadnagar-509216.
E-mail: vivekananda.dc@gmail.com,CellNo: 9177993496, 7901333388
WANTED
Applications are invited from the following posts;
Principal: P.G. Ph D with minimum 55% of marks and 10 years of teaching Experience.
Lecturers : Commerce, Zoology, Botany, Physics, Chemistry, English, Telugu, Maths, Nutrition, and Computer Science.
Qualifications: PG in concerned subject with min. of 55% of marks.
Candidates may send their Bio Data within one week to the above address or mail with Xerox copies of certificates. They will be called for an interview.
-CORRESPONDENT

ఆరుగ్యారెంటీలు అమలు చేస్తాం..

మాట్లాడుతున్నఎమ్మెల్యేయెన్నంశ్రీని వాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 27 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల కాలం పూర్తి కాకుండానే సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను కూ డా అమలు చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వత కేసీఆర్ పీఆర్ఎల్ఐ ప్రాజక్టును నిర్వీర్యం చేసి రూ.లక్షల కోట్లు కాళేశ్వరం ప్రాజక్టుకు పెట్టడం వల్లే పాలమూరు కరువు జిల్లాగా మారుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క కలిసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టారన్నారు. బ్యాంకులతో చర్చించి ఆగస్టు 15లోగా రైతు రుణమాఫి చేస్తామని, గతం లో బీఆర్ఎస్, బీజేపీ ఒకటై పాలమూరు-రంగారెడ్డి ప్రాజక్టుకు జాతీయ హోదా కల్పించలేదని ఆరోపించారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All
PLOT FOR SALE
★121 గజాలు ప్లాటు 3 లక్షలు, EMI రూ. 10,000/- ప్రతి నెల ఒకరికి ప్లాటు, ఎలక్ట్రిక్ స్కూటర్, గోవా టూర్ ఉచితంగా పొందండి. ఫోన్: 9128245456.
NT-97222
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎన్నికలకుపక డ్బందీఏ ర్పాట్లు చేయాలి

రిటర్నింగ్ అధికారి రవినాయక్, ఎన్నికల పరిశీలకుడు షెవాంగ్ గ్యాచో భూటియా

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్, ఎన్నికల పరిశీలకుడు షెవాంగ్ గ్యాచో భూటియా ఆదేశించారు. శనివారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఏర్పాట్లపై కలె